క్లుప్తంగా

ఆలయాలను సందర్శించిన అసిస్టెంట్ కమిషనర్



అయ్యప్ప ఆలయంలో భాస్కర్‌ను సన్మానిస్తున్న చైర్మన్ తదితరులు

అనంతగిరి : మండల కేంద్రంలోని హరిహర అయ్యప్ప ఆలయంతో పాటు రఘునాథస్వామి, కోదండ రామాలయాలను బుధవారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయాల విశిష్టతను చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రఘునాథస్వామి, కోదండ రామాలయాల చైర్మన్ తీగల నర్సింహారావు, మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఈఓ వెంకట చలపతి, శంభిరెడ్డి, తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



ఆంగ్ల ఒలింపియాడ్‌కు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈఓ

చిలుకూరు : ఆంగ్ల ఒలింపియాడ్ రాష్ట్ర స్థాయి పోటీలకు చిలుకూరు మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నవదీప్ ఎంపికైనట్లుగా ఎంఈఓ గురవయ్య, ఆ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కవిత తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థిని అభినందించి మాట్లాడారు.

ప్రతిఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి



అన్నప్రసాద వితరణను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ ముత్తయ్య

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని ఎస్‌ఐ ముత్తయ్య అన్నారు. అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవం సందర్భంగా బుధవారం హుజూర్‌నగర్‌లో రామదండు కమిటీ ఆధ్వర్యంలో రాముడి విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో నిర్వహించిన అన్నప్రసాద వితరణను ఎస్‌ఐ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుర్రం శ్రీనివాస్, శివకుమార్, నామని మధు, భూపతి వీరేష్, శివ, రాంగోపి, సైదులు, కిరణ్, అంజయ్య, కృపాకర్, కే.నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో తండాల అభివృద్ధి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్ తండా ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన తండాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు డీసీసీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు నవీన్‌నాయక్, పీసీసీ అధికార ప్రతినిధి భాస్కర్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని భీల్యానాయక్‌తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధరావత్ బాబు నాయక్, మోతీలాల్‌నాయక్, శంకర్ నాయక్, జైందర్‌నాయక్ , బోజ్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ బాలునాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకురాలు మృతి


చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కోటిరెడ్డి సతీమణి సీపీఎం సీనియర్ నాయకురాలు చమమ్మ (90) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. చిలుకూరులో ఆమె మృతదేహాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో అఖిల పక్షం నాయకులు, చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

మత్తుకు అలవాటు పడొద్దు

నడిగూడెం : మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని స్థానిక ఎస్‌ఐ గందమల్ల అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మత్తు పదార్థాల నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎవరైన గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మేసిన మంచు దుప్పటి

హుజూర్‌నగర్/మునగాల : హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని బుధవారం ఉదయం మంచు దుప్పటి కమ్మేసింది. హుజూర్‌నగర్, మేళ్లచెరువు, చింతలపాలెం తదితర మండలాల్లో ఉదయం ఎనిమిది గంటల దాటినా సూర్యుడి జాడ కనిపించ లేదు. దీంతో ప్రజలు చలి మంటలను ఆశ్రయించారు. రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పొగ మంచులోనే ప్రజలు పొలం పనులు, ఇతర దైనందిన కార్యక్రమాలు కొనసాగించారు. అదేవిధంగా మునగాల మండల పరిధిలో హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిని ఉదయం 9గంటల వరకు దట్టమైన పొగమంచు కప్పేసింది. దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణం కొనసాగించారు. కొందరు వాహనదారులు ఎండ వచ్చే వరకు వాహనాలను రహదారి పక్కన నిలిపి ఆ తర్వాత వెళ్లారు.



హుజూర్‌నగర్ పట్టణంలో కురుస్తున్న మంచు



మునగాల పరిధిలో హైదరాబాద్- విజయవాడ హైవేపై పొగమంచు

ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం

కోదాడరూరల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేద్దామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ఏడాది తిరగక ముందే ప్రజల్లో వ్యతిరేక వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్, ఉద్దండు, దొంగల లక్ష్మీనారాయణ, గంటా శ్రీను, దొంతగాని అప్పారావు, నారాయణరావు, అన్నెం వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, బాస్‌బాబు, వరధారావు తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

మోతె : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మోతె మండల పరిధిలోని నేరడవాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొచ్చర్ల శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును బుధవారం మాజీ ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల నాయకులు నూకల శ్రీనివాసరెడ్డి, కండక్టర్ వెంకన్న, మిక్కిలినేని సతీష్, మండల యూత్ అధ్యక్షుడు పాష, నాయకులు కుక్కడపు భిక్షం, నరేష్‌నాయక్, హనుమాచారి, నరేష్, సతీష్ పాల్గొన్నారు.



మోతె : బీఆర్ఎస్ బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

అనంతగిరి : మండలంలోని గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ తల్లాడ శ్రీనివాస్‌రావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యసాధనకు కష్టపడి చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఎల్లయ్య, లక్ష్మీనరసయ్య, ఉపేందర్, విజయ్‌కుమార్, వేణు, రఫీ, శ్రీధర్ నాగేశ్వరరావు, రజిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న నాగన్నగౌడ్, తదితరులు

హుజూర్‌నగర్ : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యరగాని నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో చేయూత పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కరుణాకర్ రాపోలు నేతృత్వంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత గుండె, కిడ్నీ, ఎముకల వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, డాక్టర్ కిరణ్ వర్మ ఉద్దరాజుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌ఐ జి.ముత్తయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ రాపోలు నరసయ్య, పాస్టర్లు ఉదయ బాబు, కృపానందం, సతీష్, ఫిలిప్స్, యోహాన్, సుందర్‌రావు, సామేలు, జాన్‌వెస్లీ, కె.ఉపేందర్, ముక్కంటి, డేవిడ్, పాల్, సుధాకర్, గండు సామెల్, దేవసాయం, రవికాంత్, రాజు, అనోక్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎంపీపీ కటికం ఆశారమేష్

గరిడేపల్లి : గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ కటికం ఆషారమేష్ అన్నారు. బుధవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

మేళ్లచెరువు : ప్రతిఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్‌ఐ పరమేష్ సూచించారు. బుధవారం మండలంలోని హేమ్లాతండాలో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. బైక్ నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు బైక్ ఇవ్వొద్దని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ జానీ, కృష్ణవేణి, స్థానికులు జయరాం నాయక్, సుధాకర్, జాను, కరుణాకర్, నాగరాజు, నాగేశ్వరరావు, మంగనా, అవినాష్ పాల్గొన్నారు.

ఆర్టీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఆర్టీఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త సుంకర క్రాంతికుమార్ కోరారు. బుధవారం నేరేడుచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుదూర ప్రాంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీఓ కార్యాలయానికి వెళ్లేందుకు నేరేడుచర్లతో పాటు పాలకవీడు, గరిడేపల్లి మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున ఆర్టీఓ కార్యాలయాన్ని నేరేడుచర్లలో ఏర్పాటు చేస్తే అనుకూలంగా ఉంటుందని, ఈ విషయంపై మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

గిరిజనులకు భూ పట్టాలిచ్చి రైతు భరోసా వర్తింపజేయాలి

మఠంపల్లి : మండలంలోని గుర్రంబోడు తండాలో సర్వే నంబర్ 540లో భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు భూ పట్టాలిచ్చి రైతు భరోసా పథకం వర్తింపజేయాలని గిరిజన రైతులు కోరారు. ఈమేరకు బుధవారం స్థానికంగా నిర్వహించిన ప్రజాపాలన -గ్రామ సభలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, స్థానిక భూపరిరక్షణ సమితి అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీనాయక్, నాయకులు చెన్నానాయక్, బోడ్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, భగవాన్, హనుమా, మూరానాయక్, భామిణి, వశ్యా, శివాజీ, తారాసింగ్, ముంజీ, జగన్, తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

- నిందితుడిది కరక్కాయలగూడెం

వరంగల్ క్రైం: తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న దొంగను అరెస్ట్ చేసి నిందితుడి నుంచి సుమారు రూ. 50 వేల విలువైన ఐదు గ్రాముల బంగారు, 61 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు హనుమకొండ సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన సన్నిధి ఆంజనేయులు రోజువారీ కూలి పనిచేస్తూ వచ్చే ఆదాయంతో జల్సాలు చేసేవాడు. జల్సాలకు ఆదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సుబేదారి పీఎస్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో ఇటీవల తాళం చేసి ఉన్న ఇంటిలో ఐదు గ్రాముల బంగారు, 61 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.60 వేల నగదు అపహరించాడు. నిందితుడు గతంలోనూ పలుమార్లు చోరీలకు పాల్పడటంతో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈ క్రమంలో బుధవారం మరోసారి చోరీకి పాల్పడేందుకు హంటర్ రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులకు అనుమానం వచ్చింది. అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- అదనపు కలెక్టర్ రాంబాబు

కోదాడరూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. బుధవారం కోదాడ మండలంలోని దోరకుంటలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీఓ వీవీ.రాంచందర్‌రావు, ఏఓ రజిని, ఏఈ మహేష్, కార్యదర్శి వెంకటేశ్వర్లు ఉన్నారు.



కోదాడరూరల్ : దోరకుంటలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు



అనంతగిరి : అమీనాబాద్‌లో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు

మునగాల : రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరుక తయారు చేసిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని అర్హులు గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. బుధవారం మునగాల మండలం మాధవరంలో నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. కాగా, మాధవరంలో పలువురి లబ్ధిదారుల పేర్లు జాబితాలో లేకపోవడంతో ఆందోళన చేశారు. అదేవిధంగా నర్సింహాపురం, రేపాల, ముకుందాపురం, కృష్ణానగర్, సీతానగరం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, మండల వ్యవసాయాధికారి బుంగా రాజు, ఎంపీఓ దార శ్రీనివాస్, ఏపీఓ శైలజ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

హుజూర్‌నగర్‌రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని బూరుగడ్డ, అంజలిపురం, లింగగిరి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన -గ్రామ సభలో తహసీల్దార్ నాగార్జునరెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ అత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చేందాల్సిన అవసరం లేదని, పేర్లు రాని వారు ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లావణ్య, ఏపీఓ శైలజ, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని 7 నుంచి 14 వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. ఆర్డీఓ శ్రీనివాసులు, ఎస్‌ఐ ముత్తయ్య, ఏఎస్‌ఐ జుట్టుకొండ రమేష్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చెందొద్దు : మున్సిపల్ చైర్మన్

నేరేడుచర్ల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందొద్దని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్‌రావు అన్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 3, 4, 10, 11 వార్డులతో పాటు మండలంలోని బొడలదిన్నె, సోమారం, కల్లూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. అనంతరం కొత్త దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు, ఎంపీఓ హరిసింగ్, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు చిన వెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, షహనాజ్, బాషా, సుగుణమ్మ, మార్కెట్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, ఆర్ఐ నరసయ్య, ఎస్‌ఐ రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, ఏపీవో శేఖర్, ఏపీఎం నాగేందర్, ఏఓ జావిద్, చంద్రమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

చిలుకూరు : మండలంలోని దూదియాతండా, సీతారాంపురం, పోలేనిగూడెం, మాధవగూడెం, కొండాపురం, చెన్నారిగూడెం గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పథకాలకు లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించి, సభల్లో చదివి వినిపించారు. అనంతరం జాబితాలో పేర్లు లేని అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎస్‌ఐ రాంబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధ్రువకుమార్, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జగదీష్, వ్యవసాయాధికారి శ్రీధర్, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, శ్వేత, ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష, గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలి

మోతె : అర్హుందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తహసీల్దార్ సంఘమిత్ర అన్నారు. బుధవారం మోతె మండలంలోని తొమ్మిది గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మామిళ్లగూడెంలో తహసీల్దార్ మాట్లాడుతూ జాబితాల్లో పేర్లు రాని అర్హులు గ్రామ సభల్లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఏఓ అరుణ, ఎంఈఓ గోపాల్‌రావు, గ్రామాల ప్రత్యేకధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు మండలంలో గ్రామసభలు

మేళ్లచెరువు : మండలంలోని రేవూరు, వెల్లటూరు, హేమ్లాతండా, రామాంజనేయతండా గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. జబితాల్లో పేరు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ అస్గర్‌అలీ, ఎస్‌ఐ పరమేష్, ఏపీఓ శైలజ, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

గరిడేపల్లి : అర్హులందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బండ కవిత అన్నారు. బుధవారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెం, కోదండరామపురం, కుత్బుషాపురం, రాయినిగూడెం, చిన్నగారకుంటతండా, కాల్వపల్లి, కోనాయిగూడెం, ఎల్బీనగర్, వెంకటరాంపురం గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.సరోజ, మండల విద్యాధికారి చత్రునాయక్, పీఆర్ ఏఈ కళ్యాణ్, ఏఓ ప్రీతమ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆగ్రహంతో నిలిచిన గ్రామసభ

అనంతగిరి : మండలంలోని అమీనాబాద్, కొత్త గోల్‌తండా, వాయిలసింగారం గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్‌కార్డుల మంజూరుపై లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. అమీనాబాద్‌లో పథకాల జాబితాల్లో అనర్హుల పేర్లు చేర్చారని పలువురు పేదలు ఆగ్రహంతో ఆందోళన చేశారు. భూములు ఉన్నవారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎలా ఎంపిక చేస్తారని అధికారులను నిలదీశారు. మరోసారి సర్వే చేసి నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నాయకులు, గ్రామస్తులు గ్రామ సభను అడ్డుకున్నారు. దీంతో ఆధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. చేసేదేమీ లేక అధికారులు సభ నుంచి బయటకు వెళ్లిపోవడంతో సభ అర్ధాంతరంగా ఆగిపోయింది. దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అన్యాయం జరిగిందని సర్వే చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. మండల ప్రత్యేకాధికారి డాక్టర్, శ్రీనివాసరావు, ఎంపీడీఓ షేక్ సు ష్మా, తహసీల్దార్ కె హిమబిందు, అందె సతీష్, కార్యదర్శులు, గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

చింతలపాలెంలో పేదల ఆందోళన

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండల కేంద్రంతో పాటు నక్కగూడెం, వజినేపల్లి, పీక్లానాయక్ తండాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసాల లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. కాగా జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవని అధికారులతో పలువురు గ్రామస్తులు వాగ్వాదానికి దిగి ఆందోళన చేశారు. జాబితాలో పేరు రాని లబ్ధిదారులు మరొకసారి దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, ఏఈ నాగార్జున, ఎంఏఓ శశాంక్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రత్నవరంలో అధికారులతో వాగ్వాదం

నడిగూడెం : ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వి.సరిత కోరారు. మంగళవారం మండలంలోని రత్నవరంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. జాబితాలో తమ పేర్లు లేవని పలువురు ఆందోళన వ్యక్తం చేసి, అధికారులతో వాగ్వాదానికి దిగారు. అదేవిధంగా సిరిపురం, కరివిరాల, తెల్లబల్లి, కాగితరామచంద్రాపురం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. సభలలో ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, మండల వ్యవసాయాధికారి రాయపు దేవప్రసాద్, ఏఈ ఇర్ఫాన్, పంచాయతీ కార్యదర్శులు శ్రీను, పృథ్వీ, అన్వర్ పాషా, లక్ష్మీప్రవళిక, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



నడిగూడెం : రత్నవరంలో అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కోదాడరూరల్: టాటా ఏస్ వాహనం ఆటోను ఢీకొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డులో బుధవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ మండలంలోని కాపుగల్లుకు చెందిన చల్లా వీరబాబు, మీగడ ఏడుకొండలు, సైదులు, వీరబాబు ఓ ఫంక్షన్‌కు మాంసం కొట్టేందుకు ఆటోలో గ్రామం నుంచి కోదాడ వైపు వెళ్తున్నారు. మార్గమధ్యలో గుడిబండ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం వారి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టాటా ఏస్ డ్రైవర్‌తో పాటు ఆటోలో ఉన్న వారికి గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరబాబుకు రెండు కాళ్లు విరగడంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

ఎంజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

కోదాడరూరల్ : మాదిగ జర్నలిస్టుల ఫెడరేషన్ కోదాడ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని బుధవారం కోదాడలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరుకుపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా చీమ చంద్రశేఖర్, మాతంగి సురేష్, ప్రధాన కార్యదర్శిగా తమలపాకుల లక్ష్మీనారాయణ, కోశాధికారిగా మందుల రాంబాబు, సహాయ కార్యదర్శిగా కుడుముల శివ, ప్రచార కార్యదర్శిగా సునీల్ రత్నాకర్, ఉపాధ్యక్షుడిగా బుచ్చిరాములు, కార్యదర్శిగా శ్రీకాంత్, గౌరవ సలహాదారులుగా బంకా వెంకటరత్నం, తోళ్ల గురునాథంను ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర నాయకులు పడిశాల రఘు, నాగరాజు, చరణ్ పాల్గొన్నారు.

25 నుంచి సీపీఎం రాష్ట్ర మహాసభలు

కోదాడ : సంగారెడ్డిలో ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహించే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు ముల్కలపల్లి రాములు కోరారు. బుధవారం ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, దాసరి శ్రీనివాస్, కాటయ్య, రామారావు, వెంకటేశ్వర్లు, శ్రీను, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మునగాల : సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించబోయే సీపీఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా నాయకుడు దేవరం వెంకటరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కిన్నెర వెంకన్న, గడ్డం వెంకన్న, గోపాలం, వెంకులు, ముత్తయ్య పాల్గొన్నారు.



కోదాడ : ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు కోరారు. మండలంలోని పరిధిలోని లింగగిరిలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్, వీరస్వామి, వెంకటరెడ్డి, గోపి, శ్రీను, బాబు, సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

మఠంపల్లి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్‌ఐ పి.బాబు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని పెదవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను హెచ్ఎం. పీవీ దుర్గాప్రసాద్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఈటీ ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

హుజూర్‌నగర్ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని ఎస్‌ఐ ముత్తయ్య అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని గ్రీన్‌వుడ్ స్కూల్‌లో విద్యార్థులకు మత్తు పదార్థాలు, సైబర్ నేరాల నివారణపై ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.